కడ్తాల్‌లో 51.70 శాతం



కరిష్మ- 514

కడ్తాల్: పదో తరగతి వార్షిక ఫలితాల్లో కడ్తాల్ మండలం వెనుకబడింది. ఆదివారం విడుదలైన ఫలితాల్లో ఉత్తీర్ణత శాతం గణనీయంగా తగ్గి.. 51.70 శాతానికి పరిమితమైంది. మండలంలో 350 మంది విద్యార్థులు పరీక్ష రాయగా.. 181 మంది పాసయ్యారు. మైసిగండి గిరిజన ఆశ్రమ పాఠశాల బాలుడు కడావత్ మహేశ్ 516 మార్కులతో మండల టాపర్‌గా నిలవగా.. కడ్తాల్ బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థిని కరిష్మ 514తో ద్వితీయ స్థానంలో నిలిచింది. ఇదిలా ఉండగా.. 2023- 24 విద్యా సంవత్సరంలో 384 మంది విద్యార్థులకు 358 మంది ఉత్తీర్ణులై 93 శాతం ఉత్తీర్ణత సాధించగా.. ప్రస్తుతం 51.07 శాతానికి పడిపోవడం విస్మయానికి గురిచేస్తోంది.

మంచాలలో 93 శాతం



ఎ.స్ఫూర్తి-570

మంచాల: పదో తరగతి ఫలితాల్లో మంచాల మండలం 93 శాతం ఉత్తీర్ణత సాధించింది. మండలంలో మొత్తం 12 ఉన్నత పాఠశాలలు ఉండగా.. 453 మంది పరీక్ష రాశారు. ఇందులో 421 మంది పాసయ్యారు. ఆరుట్ల ఆదర్శ పాఠశాలకు చెందిన ఎ.స్ఫూర్తి- 570 మార్కులతో మండల టాపర్‌గా నిలవగా.. ఆరుట్ల ఉన్నత పాఠశాల విద్యార్థి సీహెచ్.అఖిలేష్- 564 మార్కులతో ద్వితీయ స్థానం, పెరికిరాళ్లతండా ఉన్నత పాఠశాలకు చెందిన జె.మీనాక్షి- 542 మార్కులతో తృతీయ స్థానంలో నిలిచింది. లోయపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థిని బి.శ్రీలక్ష్మి- 541, జాపాల ఉన్నత పాఠశాల సీహెచ్.కావ్యశ్రీ- 525 మార్కులు సాధించారు.

‘పది’లో విద్యార్థుల ప్రభంజనం

- సత్తాచాటిన సర్కారు బడులు
- ప్రైవేటుకు దీటుగా రాణించిన బాలబాలికలు



మాడ్గుల: ఇర్విన్ పాఠశాలలో విద్యార్థినులను సన్మానిస్తున్న ప్రధానోపాధ్యాయుడు పర్వతాలు

ఇబ్రహీంపట్నం: పది ఫలితాల్లో విద్యాకుసుమాలు మెరిశాయి. బుధవారం వెలువడిన పదో తరగతి వార్షిక పరీక్ష ఫలితాల్లో ప్రైవేటు పాఠశాలలకు దీటుగా సర్కారు బడులు సత్తాచాటాయి. ఇబ్రహీంపట్నం మండల పరిధి ప్రభుత్వ, గురుకుల, కేజీబీవీ, ఆదర్శ పాఠశాలలు 92.98 శాతం ఉత్తీర్ణత సాధించాయి. మండలంలో 1055 మంది పరీక్ష రాయగా.. 981 మంది పాసయ్యారు. పట్నం ఉర్దూ బాలికల, నాగన్‌పల్లి జెడ్పీహెచ్ఎస్, నల్లకంచె గురుకుల బాలికల, ఎల్మినేడు జెడ్పీహెచ్ఎస్ విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధించగా.. మిగతా పాఠశాలలు ప్రతిభ చాటాయి. గోసాల గిరిజన సంక్షేమ గురుకుల విద్యార్థి ఐ.నిఖిల్-580, జెడ్పీహెచ్ఎస్, నాగన్‌పల్లి జె.విగ్నేష్- 574, నల్లకంచె బాలికల గురుకుల పాఠశాల విద్యార్థిని కె.హన్సిక- 572, టీజీటీబ్లూఆర్ఎస్ విద్యార్థి కె.అఖిల్- 571, నల్లకంచె బాలికల గురుకుల పాఠశాల విద్యార్థి డి.సంకీర్తన- 570, చర్లపటేల్‌గూడ జెడ్పీహెచ్ఎస్ కె.కీర్తి 567 మార్కులతో ప్రతిభ చూపారు.



కె.హన్సిక- 572



కె.అఖిల్- 571



సంకీర్తన - 570



కె.కీర్తి- 567

టాపర్‌గా ఆటో డ్రైవర్ కుమారుడు

ఇబ్రహీంపట్నం(గోసాల) గురుకుల గిరిజన సంక్షేమ విద్యాలయం విద్యార్థి నిఖిల్- 580 మార్కులతో టాపర్‌గా నిలిచారు. నల్లగొండ జిల్లా చందంపేట మం, నెరెడిగుమ్ము పరిధి ఎర్రగట్టు తండాకు చెందిన బాలుడు.. 5వ తరగతి నుంచి ఇక్కడే విద్యనభ్యసిస్తున్నాడు. విద్యార్థి తండ్రి రవి ఆటో డ్రైవర్‌గా పనిచేస్తూ.. కుటుంబాన్ని పోషిస్తున్నాడు. కాగా.. ఐఐటీ చదివి, ఇంజినీర్ కావాలన్నదే తన లక్ష్యమని నిఖిల్ చెప్పాడు.

ఇర్విన్ ఉన్నత పాఠశాలలో..



ఆర్.అశ్విని 565



ఎమ్ సౌమ్యశ్రీ 560

మాడ్గుల: పదో తరగతి పరీక్షా పలితాల్లో మాడ్గుల మండలం ఇర్విన్ గ్రామ జిల్లా ఉన్నత పాఠశాల విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించారు. ఈ సందర్భంగా ఏంఈఓ సర్దార్ నాయక్ మాట్లాడుతూ.. మండలంలో మొత్తం 452 మంది పరీక్ష రాయగా.. 415 మంది ఉత్తీర్ణులయ్యారని పేర్కొన్నారు. ప్రతిభ చూపిన వారికి ప్రధానోపాధ్యాయుడు పర్వతాలు, ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు.

ఐఐటీఏమ్.. నా లక్ష్యం

భవిష్యత్తులో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ కావాలన్నదే తన లక్ష్యమని విద్యార్థిని అశ్విని చెప్పారు. తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు, ఉపాధ్యాయుల ప్రోత్సాహంతోనే 565 మార్కులు సాధించానని తెలిపారు.

యాచారం టాపర్‌గా నిఖిత



సీహెచ్.నిఖిత 547



కె.ఉషశ్రీ- 536



కె.మనీష- 524

యాచారం: పదో తరగతి ఫలితాల్లో గునుగల్ ఆదర్శ ఉన్నత పాఠశాలకు చెందిన నిఖిత 547 మార్కులతో యాచారం మండల టాపర్‌గా నిలిచింది. మండలంలోని 12 ఉన్నత పాఠశాలల నుంచి 497 మంది విద్యార్థులు పరీక్ష రాయగా, 435 మంది పాసయ్యారు. టాపర్‌గా నిఖిత నిలవగా, నక్కర్తమేడిపల్లి ఉన్నత పాఠశాలకు చెందిన కె.ఉషశ్రీ 536, నల్లవెల్లి ఉన్నత పాఠశాలకు చెందిన మనీష 524 మార్కులు సాధించారు. చింతుల్ల ఉన్నత పాఠశాలలో 17 మంది పరీక్ష రాయగా అందరూ ఉత్తీర్ణులయ్యారు.

82.81 శాతం ఉత్తీర్ణత



శ్రీవాణి-579



సింధు- 578



అజయ్‌చౌహాన్- 528



దినేశ్‌కుమార్- 521

ఆమనగల్లు: ఎస్ఎస్‌సీ పరీక్షా ఫలితాలలో ఆమనగల్లు మండలంలో 82.81 శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు. ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలకు చెందిన 547 మంది పరీక్ష రాయగా.. 453 మంది పాసయ్యారు. వివేకా విద్యాభారతి ఉన్నత పాఠశాల విద్యార్థిని శ్రీ వైష్ణవి 567 మార్కులతో మొదటిస్థానంలో నిలవగా.. బ్రిలియంట్ గ్రామర్ హైస్కూల్ లహరిక 561తో రెండోస్థానం, కృష్ణవేణి ఉన్నత పాఠశాల విద్యార్థిని ఆసిన్ 557తో తృతీయస్థానంలో నిలిచింది. ప్రభుత్వ పాఠశాలల విభాగంలో బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థి అజయ్‌చౌహాన్ 528 మార్కులు సాధించారు. ఇదిలా ఉండగా.. షాబాద్‌లో కొనసాగుతున్న ఆమనగల్లు ప్రభుత్వ బాలికల రెసిడెన్షియల్ పాఠశాలలో 79 మంది విద్యార్థినులకు 74 మంది పాసయ్యారు. ఇందులో శ్రీవాణి 579, జర్పుల సింధు 578 మార్కులు సాధించారు.

మండల టాపర్‌గా మండలి కీర్తన



మండలి కీర్తన- 564

అబ్దుల్లాపూర్‌మెట్: పది ఫలితాల్లో అబ్దుల్లాపూర్‌మెట్ మండలంలోని 20 ప్రభుత్వ పాఠశాలల్లో 6 పాఠశాలల విద్యార్థులు 100శాతం ఉత్తీర్ణత సాధించారు. మజీద్‌పూర్ సర్కారు బడి బాలిక మండలి కీర్తనకు 600 మార్కులకు 564 సాధించి మండల టాపర్‌గా నిలవగా.. తరువాతి స్థానంలో అనాజ్‌పూర్ పాఠశాలకు చెందిన నందిని 557లతో నిలిచింది.

నిరుపేదలకే ఇందిరమ్మ ఇళ్లు



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి

- రాజకీయాలకు అతీతంగా కేటాయింపు
- ఇందిరమ్మ ఇళ్ల కమిటీ సమావేశంలో ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి

ఇబ్రహీంపట్నం: నిరుపేదలకే ఇందిరమ్మ ఇళ్లు ఇస్తాం. అర్హుల ఎంపికలో రాజకీయాలు వద్దు అని ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి అన్నారు. ఇబ్రహీంపట్నం క్యాంపు కార్యాలయంలో బుధవారం మున్సిపల్ అధికారులు, ఇందిరమ్మ ఇళ్ల కమిటీ సభ్యులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. అర్హుల ఎంపిక పారదర్శకంగా ఉండాలని సూచించారు. ‘తెలిసో తెలియకో ఎన్నికల వేళ ఏ పార్టీతోనైనా తిరగొచ్చు. దాన్ని మనసులో పెట్టుకొని నిజమైన పేదలకు అన్యాయం చేయవద్దు. రాజకీయాలకు అతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇళ్లు దక్కాలి’ అని చెప్పారు. అందుకే విడతలుగా ఎంపిక సర్వేలను నిర్వహించామని వెల్లడించారు. ప్రభుత్వం నామినెట్ చేసిన కమిటీ సభ్యులు.. అర్హుల ఎంపికలో కీలక పాత్ర పోషించాలని పేర్కొన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం వారి అనుయాయులకే సంక్షేమ పథకాలను అంటగట్టిందని ఆరోపించారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నేతృత్వంలో రాష్ట్రంలో ఇప్పుడు ప్రజాపాలన కొనసాగుతుందని, పేదలకు అన్యాయం జరగకుండా చూడాల్సిన బాధ్యత ఇందిరమ్మ కమిటీ, కాంగ్రెస్ శ్రేణులపై ఉందన్నారు.

20 వేల ఇళ్లు

విడతల వారీగా నియోజకవర్గానికి 20 వేల ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేస్తానని ఎమ్మెల్యే చెప్పారు. తొలి విడతగా ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీకి 500 ఇళ్లు మంజూరు చేశామని తెలిపారు. మంజూరైన లబ్ధిదారులు తప్పనిసరిగా ఇంటిని నిర్మించుకోవాలని, లేదంటే నష్టపోతారని వివరించారు. కార్యక్రమంలో కమిషనర్ రవీంద్రసాగర్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కంబాలపల్లి గురునాథ్‌రెడ్డి, వార్డు ఆఫీసర్లు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

వేతనాలు చెల్లించండి

మంచాల: మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామి పథకం కింద పని చేస్తున్న తమకు నాలుగు నెలలుగా జీతాలు అందడం లేదని ఫీల్డ్‌అసిస్టెంట్లు ఆవేదన వ్యక్తంచేశారు. వెంటనే వేతనాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం ఎంపీడీఓ బాలశంకర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జీతాలు అందక ఇబ్బంది పడుతున్నామని పేర్కొన్నారు. గ్రామాల్లో ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలులో పూర్తి సహకారం అందిస్తున్నామని తెలిపారు. అయినా ప్రభుత్వం మమ్మల్ని గుర్తించడం లేదని ఆరోపించారు. ఇప్పటికైనా స్పందించి వేతనాలు చెల్లించాలని కోరారు. ఫీల్డ్‌అసిస్టెంట్లు యాదయ్య, సత్యనారాయణ, బాపూజీ, యాదగిరి, సురేష్, ఎం.యాదయ్య, జె.రాజు పాల్గొన్నారు.

మాడ్గులలో వడగళ్ల వాన



కలకొండలో రోడ్డుపై విరిగిపడిన చెట్టు

మాడ్గుల: మండల పరిధి గ్రామాల్లో బుధవారం సాయంత్రం ఈదురుగాలులతో కూడిన వడగళ్ల వాన కురిసింది. కలకొండలో చెట్లు నేల కూలాయి. ఇర్విన్ ప్రధాన రహదారిపై చెట్టు విరిగిపడడంతో పాటు, విద్యుత్ స్తంభాలు ఒరిగిపోయాయి. దీంతో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలిగింది. పలు చోట్ల చేతికివచ్చిన పంట పొలాలు దెబ్బతిని రైతన్నలకు తీవ్ర నష్టం కలిగింది.

ఘనంగా మహాత్మా బసవేశ్వర జయంతి



బసవేశ్వరుడి విగ్రహానికి నివాళి అర్పిస్తున్న వీరశైవులు

ఇబ్రహీంపట్నం: మహాత్మా బసవేశ్వర జయంతి ఉత్సవాలను వీరశైవ లింగాయత్ లింగబలిజ సంఘం ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా స్థానిక చెరువు కట్టపై ఆయన విగ్రహం వద్ద ధ్వజారోహణం, పూజల అనంతరం పూలదండలు సమర్పించారు. అదే విధంగా శ్రీ భవాని నాగలింగేశ్వరాలయంలో బసవేశ్వరుడి చిత్రపటానికి నివాళులర్పించారు. కార్యక్రమాల్లో ఆ సంఘం సెంట్రల్ కమిటీ సభ్యుడు శెట్టి శివకుమార్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు పట్నంశెట్టి విశ్వనాథ్, జిల్లా గౌరవ అధ్యక్షుడు మయిని ఆనందప్ప, మిర్యాణం కిరణప్ప, కర్రె శశిధర్, సిద్ధప్ప, గిరి, కర్నె అరవింద్, నగేశ్, యాదప్ప, రవి, విజయ్, కిషోర్, అమర్‌నాథ్, ధీరేశప్ప, పవన్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

మానవతావాది

మంచాల: సంఘసంస్కర్త, మానవతావాది మహాత్మ బసవేశ్వరుడని పలువురు నాయకులు అన్నారు. వీరశైవ లింగాయత్, లింగ బలిజ సంఘం ఆధ్వర్యంలో బుధవారం బసవేశ్వర జయంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆ సంఘం జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు మల్‌రెడ్డి అభిషేక్‌రెడ్డి, కొంగర విష్ణువర్ధన్‌రెడ్డి, మండల నాయకులు రమాకాంత్‌రెడ్డి, నరేందర్‌రెడ్డి, బీజేపీ రాష్ట్ర నాయకుడు గోగిరెడ్డి లచ్చిరెడ్డి, వీరశైవ లింగాయత్, లింగ బలిజ సంఘం మండల గౌరవ అధ్యక్షుడు డాక్టర్ ఎస్.కె.భిక్షపతి, మండల అధ్యక్షుడు శేఖరప్ప, నాయకులు హరీశ్, రమేష్, సతీష్, కోటప్ప, పెంటప్ప, శివకుమార్, రాజు, రాజేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

కౌలు డబ్బులు చెల్లించండి

యాచారం: నందివనపర్తి ఓంకారేశ్వరాలయ భూములను సాగు చేసుకుంటున్న రైతులు.. కౌలు బకాయి చెల్లించాలని ఆలయ ధర్మకర్త పప్పు వెంకట శివకుమార్ బుధవారం ఒక ప్రకటనలో కోరారు. బకాయి చెల్లించిన వారికే అన్ని హక్కులుంటాయన్నారు. ఇప్పటి వరకు కేవలం 6 మంది రూ.29 వేలు చెల్లించారని తెలిపారు. మరో నాలుగైదు రోజుల్లో మిగతా వారు చెల్లించాలని, లేని పక్షంలో డబ్బులు చెల్లించని వారి వివరాలతో కూడిన నివేదికను దేవాదాయ, ధర్మాదాయ ఉన్నతాధికారులకు నివేదిస్తామని పేర్కొన్నారు.

‘పవన్’ వ్యాఖ్యలు అభ్యంతరకరం



సమావేశంలో మాట్లాడుతున్న యూత్ కాంగ్రెస్ నేతలు

కడ్తాల్: జనసేన అధినేత, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాన్ ‘దక్షిణ భారతదేశంలో ఉగ్రవాదులకు మద్దతు ఇచ్చే కాంగ్రెస్ నేతలు ఉన్నారని’ వ్యాఖ్యానించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి అభినవ్‌రెడ్డి అన్నారు. కశ్మీర్ ఉగ్రవాదుల దాడులో చనిపోయిన వారికి వారు బుధవారం మండల కేంద్రంలో నివాళులర్పించారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ.. దేశం కోసం ఎంతో మంది పార్టీ నాయకులు ప్రాణాలర్పించారని, అలాంటి పార్టీపై అసత్య ఆరోపణలు చేయడం బాధ్యతా రహితమన్నారు. ఆయన వ్యాఖ్యలను వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో తగిన రీతిలో బుద్ధి చెబుతామని హెచ్చరించారు. సమావేశంలో యూత్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు భానుకిరణ్, నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి ఇమ్రాన్‌బాబా, మండల అధ్యక్షుడు రవి, ప్రధాన కార్యదర్శి రాజేందర్‌గౌడ్, నాయకులు ఆకాశ్‌గౌడ్, శ్రీకాంత్, సందీప్, మహేశ్, భాస్కర్, సల్మాన్ తదితరులు ఉన్నారు.

PUBLIC NOTICE

The General Public hereby informed that my Client Smt. Korampally Bhagatath Geetha, W/o. Mr. K.V. Brahmam, aged about: 49 years, Occ: Software Engineer, R/o. H. No. 12-1-331/125B, Datreya Colony, Asif Nagar, Hyderabad, presently R/o. 5102, Darnell ST, Houston, Texas-77090, U.S.A., rep through her father Sri. Thummidi Veerabhadra Rao, S/o. Narayana Murthy, R/o. Flat. No. 101, HSR Elegance, Vivek Nagar, Chikkadpally, Musheerabad, Hyderabad, entered Agreement of Sale on 09-03-2025 with Smt. Nallabolu Ramulamma, W/o. N. Chandra Shekar Reddy, to purchase the Land in Sy. No. 82/2/1, for Adm. Ac. 2-00 gts., under Vide Khata No. 63504, Pass Book No. T05020068192, and the same is situated at, Amangal Village and Mandal, Ranga Reddy District, and also given Public Caution Notice in Eenadu, Sakshi and Namasthe Telangana Daily news papers on 2-04-2025. Unfortunately my client is unable to proceed due to shortage of funds hence my client is withdrawing the agreement of sale dt: 09-03-2025 and the same is stands cancelled.

Sd/- P. SRIKANTH REDDY
Advocate
3-44, Ravirala Vill, Maheshwaram
Mandal, Ranga Reddy District-501510.
Phone No: 9492028755.
Date:30-04-2025

వివాహ వేడుకలో ప్రజాప్రతినిధులు

కడ్తాల్: గిరిజన సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వాంకుడావత్ హన్మానాయక్ కుమారుడు సంతోష్‌నాయక్- స్నేహల వివాహం రాంనుంతలలోని ఓ గార్డెన్‌లో బుధవారం వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి నాగర్‌కర్నూల్ పార్లమెంటు సభ్యుడు డాక్టర్ మల్లురవి, కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, మాజీ మంత్రి రవీందర్ నాయక్, మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్, జాతీయ బీసీ కమిషన్ మాజీ సభ్యుడు ఆచారి, మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే భాస్కర్‌రావు, గిడ్డంగుల సంస్థ మాజీ చైర్మన్ రజనీ, పీసీసీ సభ్యుడు శ్రీనివాస్‌గౌడ్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ భాస్కర్‌రెడ్డి, జెడ్పీటీసీ మాజీ సభ్యుడు దశరథ్‌నాయక్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు నర్సింహ, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బీచ్యానాయక్ తదితరులు ముఖ్య అతిథులుగా పాల్గొని, నూతన వధూవరులను ఆశీర్వదించారు.







సాక్షి
మీరు వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు, శ్రద్ధాంజలి, వర్ధంతి, జయంతి, వ్యాపార, ఉద్యోగ ప్రకటనలు, నోటీసులు, బహిరంగ ప్రకటనలు మొదలగు అన్ని రకాల ప్రకటనలు సాక్షి దినపత్రిక కొరకు సంప్రదించండి.
బి. కిరణ్‌కుమార్
9912220386